ప్రజాశక్తి
గురువారం 18 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

షోకాజ్ నోటీసులకు సమాధాన లేఖలను సిడిపిఒకు అందజేస్తున్న అంగన్‌వాడీలు

పట్టుదల, ఐక్యతే విజయానికి నాంది

- కొనసాగుతున్న అంగన్‌వాడీల పోరు
- 37వ రోజుకి చేరుకున్న సమ్మె
- సంఘీభావం తెలిపిన ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మీ పట్టుదల, ఐక్యతే విజయానికి నాంది అని, అదే పట్టుదలతో డిమాండ్ల పరిష్కారమయ్యేంత వరకు పోరాడాలని ఇందుకు ఎస్‌డబ్ల్యుఎఫ్ సభ్యులు అండగా ఉంటారని ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు అన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె37వ రోజుకి చేరుకుంది. బుధవారం సమ్మెను ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ప్రారంభించారు ఈ సందర్భంగా పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం పండగపూట కూడా అంగన్‌వాడీలను బజారున పడేసి 37 రోజులుగా సమస్య పరిష్కారం చేయకపోవడం అన్యాయమన్నారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శేషయ్య సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. తమ అసోసియేషన్ సభ్యులు అండగా ఉంటారని, అంగన్‌వాడీల డిమాండ్స్ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు. అనంతరం ఒంగోలు ప్రాజెక్టులో ఉన్న ఆయాలు, టీచర్లు ర్యాలీగా వెళ్లి టిడిపిఒకు దాదాపుగా 550 మంది ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానాలు సిడిపిఒ ఫణి రాజకుమారికి అందజేశారు. కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు రాంబాబు, నగర కార్యదర్శి టి మహేష్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ నేతృత్వం వహించగా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు నుంచే పోటీ చేస్తా..

- సిఎం జగన్‌తో బాలినేని భేటీ
- మిగిలిన స్థానాలకు అభ్యర్థులను సూచించిన మాజీ మంత్రి..
- ఒంగోలులో పేదల ఇళ్లస్థలాల నిధులకు సిఎం గ్రీన్‌సిగ్నల్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. అనంతరం పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితోనూ చాలా సేపు సమావేశమయ్యారు. వాడివేడిగా సాగిన ఈ భేటీల్లో అభ్యర్థుల ఎంపికపైనే ప్రధానంగా చర్చ సాగింది. ఉదయం విజయవాడ చేరుకున్న బాలినేని సాయంత్రం సిఎంఓకు వెళ్లారు. అక్కడ అధికారులతో ఒంగోలులోని ఇళ్లస్థలాల నిధుల విషయంపై మాట్లాడారు. అనంతరం సిఎం జగన్‌తో భేటీ అయ్యారు. ఇళ్ల స్థలాలకు నిధులతో పాటు మిగతా నియోజకవర్గాల్లో అభ్యర్థులపై బాలినేని సిఎం జగన్‌తో చర్చించారు. ఇళ్లస్థలాల నిధులకు సిఎం జగన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గురువారం నాడు డబ్బులు జమ అవుతాయని బాలినేని వెల్లడించారు.

రాజకీయ ఎజెండా విషయానికి వస్తే ఎవరిని ఎక్కడ పెట్టాలనే దానిపై బాలినేని స్పష్టంగా జాబితాను సిఎం జగన్‌కు ఇచ్చారు. ఇప్పటికే నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన సంగతి తెలిసిందే.. నాలుగో జాబితాలో ఒంగోలుతో పాటు కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి వెల్లడించాల్సి ఉంది. మార్కాపురంలో పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పేరు ఇంతకుముందే ఖరారైనప్పటికీ ఆయన ఆర్థిక పరిస్థితిపై తాజాగా చర్చ సాగినట్లు సమాచారం. ఇక్కడ బాలినేని ఎవరికి సూచించారనేది చూడాలి. మిగతా స్థానాలపైనా చర్చ సాగినా ఇంకా కొలిక్కి రాలేదు. అయితే అన్ని నియోజకవర్గాల్లో చేయాల్సిన మార్పులు

సిఎం జగన్‌తో బాలినేని (ఫైల్)

చేర్పులు సిఎం జగన్‌కు వివరించినట్లు బాలినేని ప్రజాశక్తికి తెలిపారు. గురువారం నాడు అన్నీ ఖరారవుతాయన్నారు. తాను ఒంగోలు నుంచే పోటీ చేస్తామని చెప్పారు. ఇక సిఎం జగన్‌తో భేటీ అనంతరం పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో చాలా సేపు మాట్లాడారు. సిఎం వద్ద ప్రతిపాదించిన అంశాలపై ఇక్కడ సుదీర్ఘంగా చర్చించారు. వాటిపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని సాయిరెడ్డిని ఈ సందర్భంగా బాలినేని గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఏదేమైనా మిగతా స్థానాలపై గురువారం నాడు తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇందులో సిట్టింగులకు తిరిగి టిక్కెట్లు దక్కుతాయా? అంటే స్పష్టత లేదు. ఎందుకంటే బాలినేని మార్పులు స్పష్టంగా సూచించారు. బాలినేని భేటీపై సిట్టింగుల్లోనూ ఉత్కంఠ నెలకొంది. ఎక్కడ ఎవరిని పెట్టాలని ప్రతిపాదించారనే దానిపై ఆరా తీస్తున్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిపై ఇంకా స్పష్టతకు రాలేదు. అసెంబ్లీ అభ్యర్థులు తేలాకే ఎంపీ స్థానంపై దృష్టి సారిస్తారని తెలుస్తోంది.

ఇళ్ల స్థలాల్లో మౌలిక సదుపాయాలకు

రూ.21.33 కోట్లు..

8వ ▲



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

చంద్రబాబునాయుడికి నేను చెత్తో, బంగారమో చూపిస్తా..

8వ ▲

మంత్రి ఆదిమూలపు సురేష్

పుకార్లు నమ్మొద్దు

వెంకటేష్‌కే చీరాల టికెట్

- చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం
- కలిసి పనిచేద్దాం: వెంకటేష్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

ప్రజాశక్తి-చీరాల

చీరాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిపై వస్తున్న పుకార్లను ఎవరూ నమ్మవద్దని, ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబుకే టిక్కెట్ ఇవ్వనున్నట్లు సిఎం జగన్మోహన్‌రెడ్డి తనకు స్పష్టమైన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం ఒంగోలులోని ఆయన స్వగృహంలో చీరాల నియోజకవర్గంలోని వైసిపి ముఖ్య నేతలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు అని ఎప్పుడో డిక్లర్ అయ్యిందన్నారు. కొందరు నియోజకవర్గంలో పనిగట్టుకొని మరీ అసత్యప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం గేటు వద్దకు వెళ్లి వాచ్‌మెన్‌కి లెటర్ ఇచ్చి సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసి అర్జీ ఇచ్చామని కొందరు ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారని, నాయకులు కార్యకర్తలు అలాంటి పుకార్లను నమ్మవద్దని చెప్పారు. అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు అని, అందులో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. వెంకటేష్‌ను వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా అందరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ.. ప్రజలలో ముందుకు వెళుతున్నానని, అందరూ తనను ఆశీర్వదించాలని అన్నారు. తాను గేటు వరకు వెళ్లి వచ్చేవాడిని కాదని, సిఎం జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో ఉన్నానని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు, పట్టణ అధ్యక్షులు బాబ్జీ పాల్గొన్నారు.

19 నుంచి కులగణన సర్వే

టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రంజిత్‌బాషా

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కులగణన సర్వే కార్యక్రమం ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు జరుగుతుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పలు అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏదయినా కారణాల వల్ల మిగిలిపోయిన కుటుంబాల సర్వే ఫిబ్రవరి రెండో తేదీ వరకు సాగుతుందన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియలో జాప్యం ఉండరాదని చెప్పారు. ప్రజలందరికీ మేలు జరిగే ఈ కార్యక్రమాన్ని విస్మరించరాదన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జిల్లాలో జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు క్రీడా పోటీలు అన్ని మండలాలలో వేడుకగా నిర్వహించాలన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పేర్లు నమోదు చేసుకున్న వారిని సమీకరించి విజయవాడ సురక్షితంగా పంపే ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న మారెడ్డి వెంకట్రాదిరెడ్డి

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కొండపి

సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో మండల స్థాయిలో వాలీబాల్, ముగ్గులు తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన మూడు జిల్లాల ఇన్‌ఛార్జి మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి, చింతల గ్రానైట్ అధినేత చింతల వెంకటేశ్వర్లు, ముప్పవరం సురేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విచారణ

దొనకొండ : మండల పరిధిలోని ఇండ్లచెరువు గ్రామంలో సోమవారం నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుపై దర్శి డిఎస్‌పి అశోక్‌వర్ధన్ బుధవారం విచారణ జరిపారు. ఎస్ఐ సైదుబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పైడిపోగు మోషే గ్రామానికి చెందిన జి.అల్లూరయ్య వద్ద పది సంవత్సరాల క్రితం రూ.8వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించకపోవటంతో వడ్డీతో కలిపి రూ.1.50 లక్షలకు గత ఏడాది నోట్ రాసి ఇచ్చాడు. ప్రస్తుతం అల్లూరయ్య కుమారుడు శ్రీను మోషేకు పోన్‌చేసి డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ క్రమంలో వారి మధ్య దుర్భాషలు జరిగాయి. మరుసటి రోజు మోషే కుమారులు కిరణ్, రాజు ద్విచక్ర వాహనంపై వస్తుండగా శ్రీను ఆపి మాట్లాడే క్రమంలో ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో శ్రీను మరో ఇద్దరు కిరణ్‌పై దాడి చేసి కులంపేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అందులో భాగంగా డిఎస్‌పి విచారణ జరిపారు.

జగనన్న సురక్ష వైద్యశిబిరం

గిద్దలూరు : జగనన్న సురక్ష పేదలకు వరమని మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య తెలిపారు. స్థానిక క్లబ్ రోడ్డులో జగనన్న ఆరోగ్య ఆర్యోగ సురక్ష ఫేజ్-2 వైద్యశిబిరం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాముల వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఆర్‌డి.రామకష్ణ, కాతా దీపిక, మున్సిపల్ కమిషనర్ రామకష్ణయ్య, కోటగడ్డ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ షరీఫ్, నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ భార్గవ్ రెడ్డి, వార్డు కౌన్సిలర్సు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి

టంగుటూరు : విజయవాడలో ఈనెల 19న నిర్వహిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నియోజకవర్గ పరిధిలోని ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, మైనారిటీ సోదరులందరూ వేలాదిగా తరలి రావాలని దళిత ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు కోరారు. స్థానిక బస్ స్టాప్ సెంటర్‌లో విజయవాడ కార్యక్రమానికి వెళ్లే థాంక్యూ సీఎం జగన్ నినాదంతో తయారుచేసిన టీ షర్టులనుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపిటిసి కొమ్ము ప్రభుదాసు, అంబేద్కర్ సంఘం నాయకులు తుల్లిబిల్లి బాల కోటయ్య, క్రాంతి కుమార్, పందిటి అశోక్, రాజేష్, వెంకట్రావు, శ్రీధర్, ప్రదీప్, బాలాజీ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: విజయవాడలో ఈ నెల 19న నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మతివనం ప్రారంభోత్సవానికి గిరిజనులు వేలాదిగా తరలి రావాలని వైసిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్ కోరారు. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ మహోత్సవంలో గిరిజనులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన : డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగుతోందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో హనుమంతునిపాడు మండలం, లింగం గుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కాశమ్మ, రాప్తాటి రమణయ్య, కేతిరెడ్డి కొండారెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బూచి రామకోటిరెడ్డి తమ అనుచరులతో కలిసి బుధవారం టిడిపిలో చేరారు. ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో రాప్తాటి బాలనారాయణ, కేతిరెడ్డి కష్ణారెడ్డి, కేతిరెడ్డి నాగేంద్ర రెడ్డి, కేతిరెడ్డి బాలకొండయ్య, కేతినేని బాలకాశయ్య, చెన్నయ్య, గురవయ్య, దమ్ము సిద్ధయ్య, పావులూరి సల్మాన్ రాజ్, ఎడవల్లి పిరావలి, దుర్వేసుల కాశయ్య, గొల్ల కుంట ఖాజావలి, భోగ్యం చెన్నయ్య, బాలకోటయ్య, కోలా జకరయ్య, కొదమల్ల ఏస్కేల్, దామినేని పాపయ్య, రాప్తాటి తిరుపతయ్య, బాలయ్య,మోహన్ రెడ్డి,అప్పర్ల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, దొడ్డి చింతల సర్పంచి సానికమ్ము బ్రహ్మారెడ్డి,గాయం రామిరెడ్డి,బూసి చినుకోటిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, రామకష్ణ పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామంలో టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. సోమేపల్లి శేఖర్‌బాబు, దోరెడ్డుల రామకష్ణయ్య ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. ఎరిక్షన్‌బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వాదం వీరాంజ నేయులు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, శేఖర్, రామ క్రిష్టయ్య, శేషాద్రి, నాగేంద్రబాబు, భట్టు సుధాకర్‌రెడ్డి, ఈదర మల్లయ్య, శ్రీను, సుబ్బరత్నం పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

షర్మిల నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

వైఎస్.షర్మిల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా, మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులు కావడం పట్ల కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త న్యాయవాది జావీద్ అన్వర్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జావిద్ అన్వర్ మాట్లాడారు. షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. రైతు సంఘం నాయకుడు వెంకటరామిరెడ్డి, తిరుమల శెట్టి రామయ్య, శీలం రామకష్ణ రెడ్డి, న్యాయవాదులు నూతలపాటి దేవరాజ్, షేక్ మతిన్ బాషా, చిలక చక్రవర్తి, అబ్దుల్ సలాం, మండల నాయకులు బొగ్గు రామిరెడ్డి, షేక్ బడే సాహెబ్, పట్టణ నాయకులు షేక్ ఇస్మాయిల్, కభీర్, నాగూర్ వలి, రిజ్వన్, కళ్యాణ్, విశ్రాంత ఉద్యోగి గరికపాటి అంకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

గొర్రెలు, మేకల పెంపకందారుల జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు

ప్రజాశక్తి-కురిచేడు

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చీమకుర్తిలో ఈనెల 20,21 తేదీల్లో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎపి గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా ప్రధాన కార్యదర్శి తోట తిరుపతిరావు కోరారు. శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధి లోని గొల్లపాలెంలో గొర్రెల మేకల పెంపకం దారులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో గొర్రెల కాపరులు ఎదుర్కొనే మేత, నీళ్ల, సబ్సిడీ రుణాలు, వైద్యం ఇన్సూరెన్స్ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మువ్వా శ్రీను, బొరిగొర్ల పెద్ద గాలివెంకటయ్య, రావులపల్లి గాలయ్య, మువ్వా పెద్ద సుబ్బారావు, ఆంజనేయులు, మువ్వా పిచయ్య, తెల్లమేకల పుల్లయ్య, మువ్వా గోవిందు, బండ్ల శ్రీను పాల్గొన్నారు.

ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాశీ విశ్వనాథం మృతి

ప్రజాశక్తి -సంతనూతలపాడు

కాశీవిశ్వనాథం (ఫైల్)

స్థానిక కోదండ రామస్వామి ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాశీ విశ్వనాథం (67) బుధవారం గుండ పోటుతో మృతి చెందాడు. కాశీ విశ్వనాథం మతదేహాన్ని సర్పంచి దర్శి నాగమణి , జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపిపి తన్నీరు రాగమ్మ , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జి. శరత్ బాబు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శేషారావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు వి. మల్లేశ్వరరావు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

పాస్ పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం గుండ్ల సముద్రం గ్రామం గురిజాల చినబాబు తండ్రి బర్నయ్యకు చెందిన పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నెం:T6118400 గల భారత ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పాస్ పోర్ట్ 2023 డిసెంబర్ 27వ తేదీన మర్రిపూడి నుండి ఆటోలో గుండ్లసముద్రం వస్తుండగా మార్గమధ్యం లో పోయింది. దొరికిన వారు క్రింది చిరునామాకు పంపగలరు లేదా సమాచారం తెలుపగలరు.

ఇట్లు

గురిజాల చినబాబు తండ్రి
బర్నయ్య, 1-29, ఎస్.సి. కాలనీ,
గుండ్లసముద్రం గ్రామం, మర్రిపూడి మండలం,
ప్రకాశం జిల్లా. సెల్:8179727729.

ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

పారిశుధ్యం మెరుగుదలకు కృషి

ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

పారిశుధ్యం మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కె.నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీకి మంజూరైన రూ. 50 లక్షల విలువైన చెత్త సేకరణ ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టం సంతోష దాయకమన్నారు. రానున్న వేసవిని దష్టిలో ఉంచుకొని రెండు వాటర్ ట్యాంకులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ట్రాక్టర్‌ను నడిపాడరు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు బుసెట్టి నాగేశ్వరావు, కొత్త కష్ణ, దారి వేముల హర్షిత, కాటమయ్య, షేక్ షేక్షావలి, మారం రెడ్డి కష్ణారెడ్డి, కమిషనర్ రవీంద్ర, డిఇ సుభాని, వైసిపి నాయకులు ముత్తా రెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్, రోజ్ లిడియా పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఉత్తర అద్దంకి సర్వే నెంబర్ 1063/A2 ఈ సర్వే నెంబర్ లో 42 సెంట్లు కోనేటి శేఖర్ బాబు తండ్రి ఆదినారాయణ చెందినది. ఇదే సర్వే నెంబర్ లో అద్దంకి లక్ష్మికాంతం భర్త నరసింహరావు అను వారిచే అనగా కోనేటి అనిల్ బాబు తండ్రి ఆదినారాయణ 12 సెంట్లు భూమిని కొనుగోలు చేయడం జరిగింది. దీనికి సంబందించి హద్దులు
ఉత్తరం: ఎన్ ఎస్ పి కాలువ రోడ్డు
దక్షణం: కోనేటి శేఖర్ బాబు
తూర్పు: ఎన్.ఎస్.పి కాలువ
పడమర: అద్దంకి - దర్శి వెళ్లే రోడ్డు

ఈ హద్దులలో ఈ భూమి మాకు సంబంధించినది. ఈ భూమిపై ఎటువంటి లావాదేవీలు చేయుటకు ఎవరికి హక్కు లేదు. ఏమైనా లావాదేవీలు జరిపిననూ చెల్లనేరవు. మా దృష్టికి వచ్చినచో చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడును.

ఇట్లు
కోనేటి అనిల్ బాబు
దామావారిపాలెం, అద్దంకి

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

MVOP NO. 2083 of 2023

Between:-
P.Lakshmi & another
... Petitioner
AND
T.Anusha & another
...Respondents

To,
T.Anusha W/o late T.Venkatesh
R/o 23-255,Indira Nagar, Addanki Town, Bapatla Dist., AP-523 001

Please take notice that the petitioners have filed a case against you under MV Act and the said case is posted to 06-02-2024 for your appearance at 10-30 A.M. before the Hon'ble Court either in person or through an Advocate filing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)

D. MADAN MOHAN
ADVOCATE
HYDERABAD
Cell No. 9849137526

Notice Under CPC

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 701 / 2021

గుత్తికొండ వెంకాయమ్మ, వగైరాలు - వాదులు
Vs
దగ్గుమాటి సుమతి, వగైరాలు - ప్రతివాదులు

To,
1) దగ్గుమాటి చైతన్య, తండ్రి లేట్ బ్రహ్మ రెడ్డి
2) దగ్గుమాటి అవినాష్ రెడ్డి,తండ్రి లేట్ బ్రహ్మ రెడ్డి, కలికివాయి గ్రామం, శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై దావాలో మీరు 2వ ప్రతివాది, 3వ ప్రతివాదిగా ఉన్నారు. ఇందు విషయమై మీకు నోటీసు నిమిత్తం **తే25-01-2024ది** న వాయిదా వేయబడినది. కావున పై వాయిదాకు మీరు ఇరువురు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడును.

కందుకూరు
తేది: 14-01-2024

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
టి.తిరుమల రావు
వాదుల తరపున న్యాయవాది

కారును ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు

సిఐ అక్కేశ్వరరావుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కారును ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘనటలో మార్టూరు సిఐకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నాయుడుపేట – తిరుపతి రహదారిలో పెళ్లకూరు మండల పరిధిలోని కప్పుగుండ కండ్రిగ గ్రామ సమీపంలో 71వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం వేకువ జామున చోటుచేసుకుంది. పెళ్లకూరు ఎస్ఐ కుర్రా శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం...

బాపట్ల జిల్లా మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి.అక్కేశ్వరరావు అనంతపురంలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో బందోబస్తు కోసం వెళ్లారు. అక్కడ విధులు ముగించుకొని మార్టూరు వస్తున్నారు. ఈ క్రమంలో నాయుడుపేట సమీపంలోని పెళ్ళకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కప్పుగుండ కండ్రిగ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కారును ఢీకొంది. దీంతో కారు ముందు భాగంగా మంటలు చెలరేగాయి. కారు ముందు సీట్లో కూర్చొని ఉన్న సిఐ తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్‌కు

ప్రేమాదానికి కారణమైన బస్సు

కారులో ఇరుక్కు పోయిన సిఐ అక్కేశ్వరరావు

స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో పిఎం బందోబస్తుకు వెళ్లి వస్తున్న పెళ్లకూరు ఎస్ఐ శ్రీకాంత్ ప్రమాదాన్ని గుర్తించి వెంటనే హైవే మొబైల్ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించారు. కారులో ఇరుక్కుపోయిన సిఐ అక్కేశ్వరరావుని పోలీస్ సిబ్బంది అతి కష్టం మీద బయటకు తీశారు. నాయుడుపేట నుంచి వచ్చిన అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను అదుపు చేశారు. తీవ్రంగా గాయపడిన సిఐని 108 వాహనంలో నెల్లూరు అపోలో వైద్యశాలకు తరలించారు. పెళ్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న మార్టూరు ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు హుటాహుటిన నెల్లూరు తరలి వెళ్లారు.

ప్రణాళికల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి సంతనూతలపాడు

2024–25 ఆర్థిక సంవత్సరంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారీపై గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బి.విజయ, జడ్‌పిటిసి డి. రమణమ్మ సర్పంచులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు, 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా ఖర్చు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్, పంచాయతీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు ,కంప్యూటర్ ఆపరేటర్ పద్మనాభం, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ ,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

394 గృహాలు మంజూరు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజక వర్గ పరిధిలోని 394 మంది చెంచు గిరిజనులు పక్కా గృహాలు మంజూరైనట్లు హౌసింగ్ డిఒ సురేష్ బాబు తెలిపారు. యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి, గుర్రపుశాల, మిల్లంపల్లి, మొగుళ్లపల్లి, యర్రగొండపాలెం గ్రామాల్లో 148, పుల్లలచెరువు మండలం ఐటివరం, కొమరోలు, మర్రిపాలెం, ముటుకుల, పుల్లలచెరువు, రాచకొండ, శతకోడు, యండ్రపల్లి గ్రామాల్లో 140, పెద్దారవీడు మండలం బద్వీడు, చట్లమిట్ల, గుండంచర్ల, పెద్దారవీడు గ్రామాల్లో 11, పెద్దదోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురం, జమ్మి దోర్నాల, పెద్దదోర్నాల, నల్లగుంట్ల, యడవల్లి, వై చెర్లోపల్లి, చిన్నదోర్నాల గ్రామాల్లో 95 కలిపి మొత్తం 394 మందికి పిఎం జనమన్ పక్కా గృహాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఒక్కో గృహానికి ప్రభుత్వం రూ. 2.39 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - గిద్దలూరు

టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని అర్ధవీడు మండలం, మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన చేగిరెడ్డి ధనకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ యువకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు యువగళం ద్వారా ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, వేల్పుల రంగపవన్, దూదేకుల చిన్న కాశయ్య, వేల్పుల ఏడుకొండలు, రావిపాటి అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : తాటిపర్తి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. పుల్లల చెరువులో వైసిపి కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజక వర్గంలో రోడ్లు , నీటి వనరులు, టీ 5 కాలువ గురించి అగ్ర నాయకుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసుకుందామని హామీ ఇచ్చారు. అనంతరం పులలచెరువులో దివంగత నాయకులు కంచర్ల వీరయ్య, కొర్లకుంట సత్యనారాయణ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి కందుల వెంకటయ్య, జడ్‌పిటిసి వాగ్యా నాయక్, మాజీ ఎంపిపి మోర్తల సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి. సుబ్బారెడ్డి, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

మరపగుంట్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం మరపగుంట్ల సచివాలయ పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ పర్యవేక్షణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఎం. వెంకటరమణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ కమల కుమారి స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కష్ణయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-సిఎస్.పురం

పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సమావేశాలకు తరచూ కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు అవుతున్నారని, అలాంట వారికి మెమోలు జారీ చేయాలని ఎంపిడిఒ రామచంద్రరావుకు సూచించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి కషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ నిధులు ఏమయ్యాయే తెలిపాలని అరివేముల ఎంపిటిసి బొమ్మనబోయిన వెంగయ్య ప్రశ్నించారు. నిధుల గురించి సమాచారం ఇచ్చిన తర్వాతనే సభ ప్రారంభించాలని పట్టుబట్టారు. దీనిపై ఎంపీపీ సమాధానమిస్తూ కొన్ని ఎంపీటీసీ పరిధిలో నిధులు ఇచ్చానని త్వరలో

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటేశ్వర్లు

సమాచారం ఇస్తానని చెప్పడంతో సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎఒ రాధ, ఎంఇఒ ప్రసాద్ రావు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రమేష్, ఎంపిడిఒ రామచంద్రరావు, వైస్ ఎంపిపి భూమిరెడ్డి, ప్రభంజన, ఇఒఆర్‌డిఒ సుందర రామయ్య, విద్యుత్ ఎఇ మోహన్‌రెడ్డి, పశువైద్యాధికారి మునీర్, వెలుగు ఎపిఎం విద్యాసాగర్,ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని సర్విరెడ్డి పల్లె గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించిన ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.2 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు బుధవారం గాలిపటాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు భవాని మాట్లాడుతూ వనిత క్లబ్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కొత్తమాసు ఉదయలక్ష్మి, ట్రెజరర్ శ్రీరామ్ సుశీల పాల్గొన్నారు.

పశువైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి- కొనకనమిట్ల

మండల పరిధిలోని గొట్లగట్టు పశువైద్యశాలను జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఉపసర్పంచి కోనేటి, చిన్నారికట్ల సింగిల్ విండో అధ్యక్షుడు ఉడుముల కాశిరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు తనిఖీ చేశారు.

25 నుంచి పాదయాత్ర

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంపై చిత్తశుద్ధి లేని పాలకులు కల్లబొల్లి మాటలను కట్టి పెట్టాలని ఆమ్‌ఆద్మీ నాయకులు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ సమీపంలోని కొత్తూరు నుంచి యర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి, సంతనూతలపాడు మరియు ఒంగోలు నియోజకవర్గాలను కలుపుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 5 వరకూ 12 రోజుల పాటు 175 కిలోమీటర్లు పొడవునా పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ భాగస్వాములుగా చేసి ప్రభుత్వం వత్తిడి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నల్లూరి రమణయ్య, నియోజకవర్గ యూత్ నాయకులు కె.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని పెదరికట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 11 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15వేలు, ద్వితీయగా రూ.12 వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేల నగదు అందజేశారు. కీర్తిశేషులు సిహెచ్.రమణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి జ్ఞాపకార్థం యోగిరెడ్డి, కెసిరెడ్డి మొదటి బహుమతిని అందజేశారు. ద్వితీయ, తృతీయ బహుమతులను బిల్డర్ వి.కోటిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగంగా జిల్లా జనరల్ సెక్రటరీ బాలచంద్రుడు, అమర్నాథ్, క్రికెట్ కిట్టు దాత ప్రముఖ వైద్యాధికారి ఇల్లూరి జీవన్‌రెడ్డి, నిర్వాహకులుగా పిల్లగోల రాజబాబు, కోడూరి, బొర్రా బ్రదర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : సంక్రాంతి పండుగ సందర్భంగా కెఎస్.రాయల్, ఎస్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని మధుమహి టీం, రెండో బహుమతిని హోం టీం, మూడో బహుమతి ఏనిగడ్డ టీం, నాలుగో బహుమతి మధు టీం గెలుపొందాయి. విజేతలకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, ఐలూరివారిపల్లి సర్పంచి భారతీయ నారాయణరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విజయకేతనం చూపుతున్న ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఎస్సీ కాలనీ చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీ కాలనీవాసులు పెద్దపల్లి లీలా కృష్ణ, అనిత, రాజేష్, కుమారి, బడుగు సామియేల్, కుమారి, నాదెళ్ల యేసుబాబు, శైలజ, బడుగు సమర్పణరావు, శివమణి, వంశీ, మరియమ్మ, పెద్దపల్లి శివకృష్ణ, భాగ్యలక్ష్మి, రాజారావు, సుధారాణి వైసిపీ నుండి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల నాయకులు నాగుల పున్నారావు, ఎంఆర్‌కె మూర్తి, పి కుమారస్వామి పాల్గొన్నారు.

వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డినికి కలిసిన సిఐ కృష్ణయ్య

హనిమిరెడ్డిని కలిసిన సిఐ కృష్ణయ్య

ప్రజాశక్తి - అద్దంకి

శాంతి భద్రతలు పరిరక్షణగా విధులు నిర్వహిస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ పి కృష్ణయ్య అన్నారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డిని వైసీపీ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

ప్రవీణ్‌కు నివాళి అర్పిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

'వరికూటి' నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు బుధవారం పర్యటించారు. అమర్తలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్ బుధవారం తెల్లవారు జామున జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా అతని మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చుండూరు మండలం మండూరు గ్రామానికి చెందిన కె ఏలియా ఇటీవల గుండిపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అమరతులూరు మండలం అమర్తలూరు, గోవాడ గ్రామాల్లో బుధవారం తెల్లవారు జామునే గ్రామస్తులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. తక్షణ పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను అక్కడకక్కడే పరిష్కరిస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకునేందుకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ఆదరించాలని కోరారు. ఆయన వెంట చుండూరు సర్పంచ్ అప్పిరెడ్డి, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

జులై వరకు సిఎంగా జగన్ ఉంటారా?

బాపట్లలో అంగన్‌వాడీల నిరవధిక ధర్నా

రేపల్లె సిడిపిఒకు షోకాజ్ నోటీసుకు అంగన్‌వాడీల రిప్లై

వేటపాలెంలో అంగన్‌వాడీల ధర్నాలో సిఐటియు నేతలు

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల జీతాలు పెంచేందుకు వచ్చే జూలై వరకు గడువిచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అప్పటివరకు సిఎం ఉంటారా? అని అంగన్‌వాడీలు ప్రశ్నించారు. అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడు తూ అంగన్‌వాడీలకు సంబంధించిన అంశాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉన్నారు కదా? ఆయన మాట్లాడటం ఏమిటని అంగన్ వాడీలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి హాయంలో మంత్రుల మధ్య సంబంధం లేకపోతే అంగన్‌వాడీల సమస్యలు ఏం తీరుస్తారని అన్నారు. జూలైలోనే జీతాలు పెంచుతామని ప్రకటించిన ప్రభుత్వం దానికి చట్టబద్ధత కల్పిస్తూ జీఒ చేసి విడుదల చేయాలని అన్నారు. జీతాలు పెంచాలని కోరుతూ బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు ముట్టడించారు.

సంతమాగులూరు : ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య సంఘీభావం తెలిపారు. తొలుత ఐసిడిఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం బేషజానికి పోకుండా వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26వేలు అడుగుతుంటే ప్రభుత్వం పెంచకుండా మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్‌వాడీలకు న్యాయం జరిగే వరకూ సిఐటియు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఎస్తేరా రాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ పాల్గొన్నారు.

నిజాంపట్నం : పల్లపట్ల ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానంగా నోటీసును సిడిపిఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రకేంద్రంలో నిరవధిక నిరాహారదీక్షలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అన్ని సమస్యలు పరిష్కారం చేశామని మంత్రి వర్గ ఉపసంఘం గతంలో అబద్దాలు ప్రచారం చేసిందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విధుల్లో చేరకపోతే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలన్నీ అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య వైఖరిని, మహిళలపట్ల చులకన భావాన్ని చూపుతున్నాయని అన్నారు. అంగన్‌వాడీలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఇచ్చిన షోకాజు నోటీసులకు సమాధానంను సిడిపిఓ అనసూయకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు వై మేరీమణి, నాయకులు సంతోషకుమారి, బేబీరాణి, ఉషారాణి, మంగాదేవి, చైతన్య, శిరీష పాల్గొన్నారు.

అమృతలూరులో అంగన్‌వాడీల నిరసన ర్యాలీ

భట్టిప్రోలు (అమృతలూరు) : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నరవధిక సమ్మె 37వ రోజుకు చేరింది. సమ్మె విరమింప చేసి విధుల్లో చేరాలని ప్రభుత్వం విడుదల చేసిన నోటీసులకు బుధవారం అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు బదులు నోటీసు ఇచ్చారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం, బెదిరింపులు తక్షణమే విరమించుకోవాలని కోరారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు బి ఆగస్టిన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని కోరారు.

రేపల్లె : ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సిడిపిఓ ఆఫీసులో సమాధానం ఇచ్చారు. అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కె ఝాన్సీ మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో రాష్ట్ర కేంద్రంలో నిరవధిక నిరాహారదీక్షలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అబద్దాలు, బెదిరింపులతో అంగన్‌వాడీల ఆందోళనను తప్పుదోవ పట్టించలేరని అన్నారు. చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నిర్మలజ్యోతి, ఎన్ కృష్ణకుమారి, డి జ్యోతి, శివలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

వేటపాలెం : నిర్బంధాలతో సమ్మెను విరమింప చేయలేరని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు నలతోటి బాబురావు, మొలబంటి వసంతరావు హెచ్చరించారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు బదులిచ్చారు. మండల పరిషత్ ప్రాంగణ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, నోటీసులు వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం 400మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు షోకాజ్ నోటీసులకు బదులిచ్చారు.

పర్చూరు : అంగన్‌వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపిఓ జి సుభద్రకు సమాధానం పత్రాన్ని అందజేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె 37వ రోజు చేరుకున్నది. ఇంకొల్లు రోడ్డు నుండి సిడిపిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తమ న్యాయమైన కోరికలు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, ఎం డేవిడ్, బి చిన్నదాసు, బత్తుల హనుమంతరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో వద్ద అంగన్‌వాడీల నిరసన ధర్నా

సిడిపిఒకు నోటీసుకు సమాధానం ఇస్తున్న అంగన్‌వాడీలు

సంతమాగులూరులో అంగన్‌వాడీల ర్యాలీలో గంగయ్య

ముగిసిన కళాపరిషత్ నాటిక పోటీలు

"చీకటి పువ్వు" నాటికకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - పర్చూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని వీరన్నపాలెంలో గత నాలుగు రోజుల నుండి కళానికేతన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముగిశాయి. అన్ని నాటికలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. కరింనగర్ చైతన్య కళా0జలి కళాకారులు ప్రదర్శించిన "చీకటి పువ్వు" నాటిక మొదటి బహుమతికి ఎంపికైంది. పరిస్థితుల ప్రభావం వలన కొందరు తప్పులు చేస్తుంటారు. కాని తమ తప్పులను తెలుసుకొని భవిష్యత్తులో కొందరు మార్పు చెందుతారు. అలాంటి వారిని దూరం పెట్టకుండ ప్రేమ, మానవత్వంతో దగ్గరకు తీయాలనే ఇతి వృత్తంతో సాగిన ఈ నాటికను న్యాయ నిర్ణేయతలు ఉత్తమ ప్రథమ నాటికగా నిర్ణయించారు. ఇందులో పవిత్ర పాత్ర అందరిని అమితంగా ఆకట్టుకుంది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా శ్రీకాకుళం శర్వాణి గ్రామీణ సాంస్కృతిక సేవా సంఘం ప్రదర్శించిన "కొత్త పరిమళం", ఉత్తమ తృతీయ ప్రదర్శనగా గుంటూరు అభినయ ఆర్ట్స్ ప్రదర్శించిన "ఇంద్ర ప్రస్థం" నాటికలను ఎంపిక చేశారు. హైదరాబాద్ కళాంజలి ప్రదర్శించిన "రైతే రాజు" నాటికకు ఉత్తమ జ్యూరి అవార్డు లభించింది. బహుమతులు గెలుచుకున్న నాటికల సంఘం వారికి నిర్వాహకులు వరుసగా రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు నగదు బహుమతులను ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కళాపరిషత్ నాటిక పోటీల ద్వారా యువ కళాకారులు వెలుగులోకి వస్తారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. తిరుపతి డిప్యూటి కలెక్టర్ కటారి రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం ఆనంద దాయకమని అన్నారు. కళలను ప్రోత్సహించాలని అన్నారు. సమాజంలో ఉండే రుగమ్మతలు, చెడులను నిర్మూలించేందుకు నాటక రంగం దోహదపడుతుందని అన్నారు. ఎంత సాంకేతికత అభివృద్ధి చెందినప్పటికీ సామాజిక నేపథ్యం ఉన్న నాటికలకు ఆదరణ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుచ్చయ్య చౌదరి, సిహెచ్ సాయిబాబు, కొల్లా శ్రీనివాసరావు, గోరంట్ల రమేష్ బాబు, కందిమళ్ళ సాంబశివరావు, పాటిబండ్ల ఆనందరావు, నాయుడు గోపి, మల్లాది శివన్నారాయణ, కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, యార్లగడ్డ రజిని, నగాట క్రాప్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ జి శేషగిరిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ సాంబశివరావు

ప్రభుత్వ ధోరణి మారకపోతే

తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

- యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వర రెడ్డి
- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కనిగిరిలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణి మారకపోతే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి హెచ్చరించారు. సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు 38వ రోజూ బుధవారం నిరసన తెలిపారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పట్టని వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, జెవివి నాయకుడు జి. శ్రీనివాసులు, ఐద్వా నాయకులు ఎస్‌కె.బషీరా, శాంతకుమారి, ప్రసన్న పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వాదం వీరాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, టిడిపి నాయకులు మాబు, శేఖర్, రామక్రిష్టయ్య, శేషాద్రి, నాగేంద్రబాబు, భట్టు సుధాకర్‌రెడ్డి, ఈదర మల్లయ్య, శ్రీను, సుబ్బరత్నం అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అధికారులకు నోటీసులు జారీ చేయడం సరికాదని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి తెలిపారు. సమ్మెలో భాగంగా కోటి సంతకాలు సేకరణను ప్రారంభించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి సిడిపిఒ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజుకుమారి పాల్గొన్నారు.

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మర్రిపూడి, పొన్నలూరు, కొండపి మండలాల అంగన్‌వాడీలు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు 37 రోజులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకుడు వందనం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కెజి. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చినషోకాజ్ నోటీసుకు వివరణ ఇస్తూ సిడిపిఒలో కార్యాలయంలో లేఖ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు స్వర్ణ, మున్నా మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ సమ్మె కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దర్శిలో విరాళం అందజేస్తున్న దాతలు

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వం అంగన్ వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇస్తూ సిడిపిఒ కార్యాలయంలో లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మద్దిపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

వెలిగండ్ల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది సామ్యూల్, చాందినికి షోకాజ్ నోటీసుకు సంజాయిషి లేఖ అందజేశారు. అంగన్‌వాడీల సమ్మెకు గ్రామ సేవకుల మండల నాయకుడు తాతపూడి ఇజ్రాయిల్ ప్రకాశం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు వెంకట శ్రీ లక్ష్మి, వై.శారద, తాతపూడి ప్రమీల, నేరెళ్ల మాధవి, బిజ్జం జయమ్మ, ఈశ్వరమ్మ, అరుణ, గొర్రెముచ్చు సలోమి, హుస్సేనమ్మ, రెడ్డెం తిరుపతమ్మ,రాధ, ఎస్తేరు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు తాండవ రంగారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం సందువారిపాలెంకు చెందిన సందు వెంకట సాయికృష్ణ, వెంకట పద్మావతి కుమార్తె అపూర్వ పుట్టిన రోజు సందర్భంగా రూ.2,500 విరాళం అంగన్‌వాడీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వరరావు, బాలమ్మ, ప్రశాంతి, దేవిబాయి, నిర్మల, నాగమణి, మల్లేశ్వరి, రంగమ్మ, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, వెంకటరమణ, సందు రమాదేవి పాల్గొన్నారు.

గిద్దలూరులో షోకాజ్ నోటీసుకు వివరణ లేఖ అందజేస్తున్న అంగన్‌వాడీలు

టంగుటూరు : అంగన్‌వాడీల సమ్మె ముఖ్యమంత్రికి పట్టదా అని సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు యూనియన్ నాయకులు జి.సుభాషిణి, షేక్ ఆశాబీ, జి. ప్రసన్న, వైవిజయ, శ్రీదేవి, రత్నకుమారి, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

టంగుటూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆసుపత్రిలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో బత్తుల జవహర్‌రెడ్డి సమకూర్చిన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి,ఆసుపత్రి ఇన్‌ఛార్జి సాయిప్రసాద్, రోటరీక్లబ్ నాయకులు మన్నం నాగరాజు, పి.శ్రీనివాసమూర్తి, గొల్లపూడి వెంకటరావు, జివి. వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, ఫణి, పుల్లయ్య, ఆంజనేయులు, తిరువెంగళం తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వెంకారెడ్డి

బీచ్ కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల పరిధిలోని మంగమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీచ్ కబడ్డీ పోటీలను వైసిపి అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి బుధవారం ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండసింగు రాజు, పైడి యుగంధర్, కంకణాల గోపికష్ణ , పెయ్యల తిరుపతిస్వామి, కసుకుర్తి శివ, కందుల రామారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, కంకణాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

'మేరుగ' పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక అంకమ్మతల్లి కల్యాణ మండపంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో బుధవారం సంతనూతల పాడు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు తేళ్ళ పుల్లారావు, సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ నారా విజయలక్ష్మి, వైస్ ఎంపిపి మూరబోయిన సంజీవరావు, వెంకట్రావు, సీనియర్ నాయకులు మజీద్ మాస్టర్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలా కృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన బుధవారం మాట్లాడారు. ఈ చట్టంలో భూమి కలిగిన వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి వారసుల పేర్లు, వారి స్థిరాస్తి హక్కు, సదరు టైటిలింగ్ అధికారి నిర్ణయించి, వారి పేర్లు రిజిస్టర్లో నమోదు చేస్తారని అన్నారు. హక్కు నిర్ధారణ విషయంలో వివాదంలు ఉన్నట్లయితే రిజిస్టరింగ్ అధికారి వివాదంను కోర్టుకు రిఫర్ చేస్తారని అన్నారు. భూ యజమాని, భూమి ఎవరైనా ఆక్రమించిన 12ఏళ్లలోపు అతని హక్కును నిర్ధారించి రికవరీ కోసం కోర్టులో దావా వేసే అవకాశం ఉండేదని అన్నారు. కానీ దీని కాలపు రిమితి ఈ చట్టంలో ఐదు సంవత్సరములకు తగ్గించి కాల పరిమితిని కుదించారని అన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా మన భూమిలో అక్రమంగా ఐదు సంవత్సరాలు ఉన్నట్లయితే

దీక్షల్లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు

ఐదు సంవత్సరాల్లోపు యజమాని తన భూమి హక్కును కోల్పోతారని అన్నారు. నిజమైన భూ హక్కుదారులు కాకుండా ప్రభుత్వం నియమించిన అధికారి ఎవరి పేరు నమోదు చేస్తే వారికే యాజమాన్య హక్కు ఉంటుందని అన్నారు. నిజమైన భూ యజమాని తన భూమిపై హక్కు కోల్పోతారని అన్నారు. కబ్జాదారులు భూములను ఆక్రమించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో 553కోర్టుల ద్వారా సత్వర పరిష్కారం కానీ సమస్యలు కేవలం 26ట్రిబ్యునల్స్ ఎలా పరిష్కరిస్తాయో అన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్టులో వేలాది కేసులు సత్వర పరిష్కారం కానందున మండల, జిల్లా స్థాయి ట్రిబ్యునల్స్ ద్వారా త్వరగా పరిష్కరిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లా కోర్టులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మొత్తంగా కలిపి 553 కోర్టుల ద్వారా సత్వర పరిష్కారం కానివి రాష్ట్రంలో ఉన్న 26 ట్రిబ్యునల్స్ ద్వారా సత్వర పరిష్కారం ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. భూ హక్కుదారుని భూమిపై సమస్య వస్తే వారి హక్కు నిర్ధారించుటకు సివిల్ కోర్టులో దావా దాఖలు చేసే హక్కును హరించిన, రాజకీయ జోక్యంతో టైటిలింగ్ ఆఫీసర్ నిర్ణయించే కబ్జాదారులకు అనుకూలంగా ఉన్న ఈ చట్టం రద్దు చేయమని న్యాయవాదుల తరపున పోరాటం చేస్తున్నామని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం లిగిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో విన్నకోట సత్యప్రసాద్, కంచర్ల అవినాష్, కత్తి నాగలక్ష్మి, యాతం సతీష్ రాజా, బి నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో ప్రతిభ చూపిన వారికి ఘన సన్మానం

ఒకేషనల్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - వేటపాలెం

వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి వేటపాలెం రోటరీ క్లబ్ అవార్డులను ప్రధానం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని రోటరీ భవన్లో బుధవారం జరిగిన సభలో కారంచేడు వశిష్ట, అరే రామ జప యజ్ఞాశ్రమం ఉత్తర పీఠాధిపతి విశ్వంభరానందగిరి స్వామి మాట్లాడారు. వివిధ వృత్తుల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ఇవ్వటం సంతోషదాయకం అన్నారు. 16మందికి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో గొల్లపూడి సీతారాం, అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఎవి సురేష్ బాబు, మాజీ అధ్యక్షులు నాగేంద్రబాబు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటానికి కాపునేతల నివాళి

శ్రీకృష్ణదేవరాయల జయంతి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు కాపు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు గాజుల నరేష్, మండల అధ్యక్షులు వెల్లివల బసవ రత్తయ్య, సమ్మిటి దుర్గాప్రసాద్, ఉప్పు భాస్కరరావు, బాలాజీ, శ్రీనివాసరావు, గల్లా ఎంకయ్య, ఎస్ రాఘవరావు, నాగరాజు పాల్గొన్నారు.

సిఐగా కె.నరసింహారావు

ప్రజాశక్తి - సంతమాగులూరు

నూతన సిఐగా కె నరసింహారావు బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తిరుపతి జిల్లా నాయుడు పేట నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సిఐ ప్రభాకర్ గుంటూరు రేంజ్ కార్యాలయంలో విఆర్కు పంపారు. నరసింహారావుకు స్థానిక ఎస్ఐ ఎంవి శివకుమార్ తన సిబ్బందితో ఘన స్వాగతం పలికారు.

నూతన సిఐ నరసింహారావు

దిగజారుడు ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

వైసీపీ ఇన్చార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో మండలంలోని చందలూరు నుంచి టిడిపి కార్యకర్తలు వైసిపి కండువలు కప్పుకున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. వైసిపి వారికే వైసిపి కండువాలు కప్పుకుని టిడిపి వాళ్లని తప్పుడు ప్రచారం చేయడం పద్ధతి కాదని పేర్కొన్నారు. మంగళవారం చందలూరు టిడిపికి చెందిన 50 మంది వైసీపీలో చేరినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, అయితే ఆ కండువులు కప్పించుకున్న వారు వైసిపికి చెందిన వారిని చందలూరు గ్రామ టిడిపి నాయకులు బెల్లంకొండ దశరథ, కందిమల్ల శ్రీనివాసులు, కె రామాంజనేయులు, పి వెంకటేశ్వర్లు, పిసిహెచ్ సుబ్బారావు, పి రామలింగస్వామి, రాయపాటి రాంబాబు, పెంట్యాల వెంకటరావు, మురకొండ హనుమంతరావు రాతపూర్వక సందేశంలో తెలిపారు. ఇలాంటి ప్రచారం చేయడం సిగ్గుచేటని తెలిపారు. టిడిపి నుంచి ఏ ఒక్కరూ వైసీపీలోకి వెళ్లలేదని తెలిపారు.

నిరుపేదలకు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రూరల్ ఇవాంజికల్ ఫెలోషిప్ విద్యాసంస్థల అధినేత బిషప్ రెబ్బ ఇమ్మానియేల్ అన్నారు. తమ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పేదల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో ఐఆర్ఈఎఫ్ సహకారంతో 20మంది అమెరికన్ డాక్టర్లతో రూరల్ లంకెవానిదిబ్బ గ్రామంలో 500కుపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇమ్మానియేల్ మాట్లాడుతూ తీర ప్రాంత ప్రజల సౌకర్యార్థం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరంలో 18రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజి, ఈఎంటీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలు ఈ ఉచిత వైద్య

ఉచిత వైద్యశిభిరంలో మాట్లాడుతున్న రెబ్బా ఇమ్మానియేల్

సేవలు వినియోగించుకోవడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఫెలోషిప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత నిరుపేదలకు నాణ్యమైన వైద్యం, ఉచిత మందులు అందించడమే కాకుండా వారి గడప వద్దకు చేరుకోవాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఐఆర్ఇఎఫ్ నిర్వహించిందని అన్నారు. 500మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజారంజక పాలన సాధ్యం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అంజిబాబు

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా రంజకమైన పాలన అందిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బాపట్ల పార్లమెంటు నుండి జెడి శీలం అభ్యర్థిత్వాన్ని బలపరచాలని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో చేపట్టబోయే

సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు

కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి దేవరాజు, రేణుక, చింతా బాబురావు, బక్కా రోశయ్య, బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత సంఘాల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

క్రీస్తును కించపరుస్తూ అసభ్యంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో దళిత సంఘాల నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ ఒక పథకం ప్రకారం క్రైస్తవుల్ని అవమానపరిచే విధంగా ఇలాంటి వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అంటరాని కుల నిర్మూలన వ్యవస్థాపక అధ్యక్షులు జి చార్వాక, శీలం రోజన్ బాబు, బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గుదే

బాపట్లలో ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులు

రాజారావు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

షర్మిల నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియామకం పట్ల కాంగ్రెస్ ఇన్చార్జి కేసన రామ కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల, సిడబ్ల్యూసి మెంబర్‌గా గిడుగు రుద్రరాజు నియామకం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ సానుభూతిపరులు అందరిని కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. వైఎస్ షర్మిల, మాజీ ఎంపీ జేడీ శీలం నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుబోయిన సాంబశివరెడ్డి, మండల అధ్యక్షుడు మండే సురేష్, పెరికల మురళి, పడమటి యుగంధర్, పరిసా తిరుమలరావు, న్యాయవాది కేసన జగదీష్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

24న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, టీడీపీ నాయకులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎంఎల్ఎ అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిటాల యువసేన, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ నెల 24న పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా మెగా రక్త దాన శిభిరంతో పాటు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత 17ఏళ్లుగా పరిటాల యువసేన నాయకులు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కరోన మహమ్మారి తీవ్రంగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. రక్త దానం చెయ్యంటం ప్రాణ దానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్త దాన శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షులు దండ మూడి ధరణి కుమార్, నాయకులు జివి నాగేశ్వరరావు, వేమూరి అజయ్, ధర్మతేజ, రవి పాల్గొన్నారు.

లోపాలు లేకుండా కులగణన చేయాలి

అధికారులకు కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎలాంటి లోపాలు లేకుండా కులగణన సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సర్వే నిర్వహణపై బుధవారం ప్రకాశం భవనం నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు. తహశీల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19మంచి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కుల గణన ప్రాధాన్యతను గుర్తించి సర్వే నిర్వహణ సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, వివరాలను నమోదు చేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లను ఆయన ఆదేశించారు. ఇందుకు అవసరమైన సన్నాహక సమావేశాన్ని మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో గురువారం ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 19 నుంచి 28వరకు 10రోజులపాటు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. అనివార్య కారణాలతో ఈ 10రోజులపాటు స్థానికంగా అందుబాటులో లేని ప్రజలు తమ వివరాలను 29నుంచి ఫిబ్రవరి 2వరకు ఐదు రోజులపాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేయించుకోవలసి ఉంటుందన్నారు. ఈ విషయాలపై ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానికంగా ఉంటున్న కుల సంఘాల నాయకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు / సందేహాలను తీర్చేలా ఎంపిడిఒలు ఈ సర్వేపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మండల స్థాయి అధికారులందరూ తమకు కేటాయించిన గ్రామాలను ప్రతి రోజూ సందర్శించాలని, సూపర్వైజర్లు కూడా ప్రతి రోజూ ఫీల్డ్‌లో ఉండేలా ఎంపిడిఒలు, తహశీల్దార్లు పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 19న విజయవాడలో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తున్న కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుంచి ప్రజలు తరలివెళ్లేలా అవసరమైన రవాణా సౌకర్యం కోసం ఆర్టీసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సంక్షేమ శాఖల అధికారుల సహకారం తీసుకోవాలని మండల స్థాయి అధికారులకు నిర్దేశం చేశారు. విజయవాడలో నిర్వహించే కార్యక్రమం నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఒంగోలు, కనిగిరి ఆర్డీఒలకు, మార్కాపురం సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలు ముగిసిన చోట ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించి విజేతలైన క్రీడాకారులను అభినందించి నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించాలని చెప్పారు. అసైన్డ్ ల్యాండ్ ఫ్రీ హోల్డింగ్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నిజమైన అసైనీలకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు సమగ్రంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, జడ్పీ సిఈఒ బి జాలిరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ టి వసుంధర, మెప్మా పీడీ టి రవికుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ నోడల్ అధికారి ఉషారాణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు జంక్షన్‌లో హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రక్కనే ఉన్న 11కెవి విద్యుత్ ట్రాన్స్ పారం వద్ద ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ ట్రాన్స్ పారం జనాసాల మధ్య ఉండటమే కాకుండా ప్రక్కనే ఆనుకుని హెచ్‌పి పెట్రోల్ బంకు కూడా ఉన్నది. ట్రాన్స్ పారం కింద ఉన్న సిమెంట్ దిమ్మె నెర్రెలిచ్చి కూలెందుకు సిద్ధంగా ఉన్నది. ఎప్పుడు కూలి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ పారం కింద ఉన్న సిమెంట్ దిమ్మెను పునరుద్ధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విలేకర్ల మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

టిడిపితోనే బీసీ సంక్షేమం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపితోనే బీసీలకు సంక్షేమమని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. జయహో బీసీ కార్యక్రమాన్ని పట్టణ బీసీ నాయకులతో కలసి స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఒక అవకాశం ఇవ్వమని అడిగి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలాకుతలం చేసి బిసిలకు ఉపాధి అవకాశాలు, అభివృద్ధి లేకుండా చేశారన్నారు. బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి బీసీలకు రక్షణ చట్టం తెచ్చి టిడిపి అన్ని విధాలా అండగా నిలుస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో విదేశాల్లో చదవాలనుకునే పేద విద్యార్థుల కలలను నెరవేరస్తూ ప్రతి విద్యార్థికి రు.10లక్షలు ఆర్థిక సహాయం చేశామని అన్నారు. కుల వృత్తులు చేసుకునే వారికీ 90శాతం సబ్సిడీతో పనిముట్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

జనసేన జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

జనసేన జెండా ఆవిష్కరిస్తున్న షేక్‌రియాజ్

మండలంలోని గోనుగుంటలో జనసేన జెండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆవిష్కరించారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మాట్లాడుతూ అధికారం ఉందని నోటికొచ్చినట్లు వైసిపి నాయకులు మాట్లాడటం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాయపాటి అరుణ, కందుకూరి బాబు, అనిల్, పల్లపు శివప్రసాద్, చిట్యం ప్రసాద్, పిల్లి రాజేష్, రాయిని రమేష్ పాల్గొన్నారు.

'గణతంత్ర దినోత్సవం' ఘనంగా నిర్వహించాలి

అధికారులతో కలెక్టర్ పి రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాల్‌లో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. 26న ఉదయం 9 గంటలకు బాపట్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అవసరమైన ఏర్పాట్లు చూడాలని అదనపు ఎస్పీ మహేష్‌కు చెప్పారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్, కలెక్టరేట్లో సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లాలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్‌ను, శకటాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు సేవా పథకాలు, అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ .శ్రీధర్, అదనపు ఎస్పీ పి.మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.కృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు, గహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు, మత్స్యశాఖ జేడీ సురేష్, పౌరసరఫరాల శాఖ డిఎస్ఒ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

మొక్కజొన్న ను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

మొక్కజొన్న పంట పరిశీలన

ప్రజాశక్తి - బాపట్ల

తీరప్రాంతంలో మొక్కజొన్న పైరుపై కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం డిడిఎ ఎం విజయనిర్మల రైతులకు సూచించారు. మండలంలోని మరుప్రోలువారిపాలెం, ఆసోదివారిపాలెం, ముత్తాయపాలెం శివారు ప్రాంతాల్లో మొక్కజొన్న, వేరుశనగ పైరును వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు. కత్తెర పురుగు నివారణకు ఇమామిక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 80 మిల్లీగ్రాములు లీటర్ నీటిలో కలిపి మొవ్వ లోపడే విధంగా పిచికారి చేయాలని అన్నారు. అదేవిధంగా 15 నుండి 20 రోజుల దశలో ఉన్న వేరుశనగ పైరుకు ఇనుప ధాతు లోపం ఆకు మచ్చ తెగులు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీని నివారణకు కాపర్ సల్ఫేట్, మైలుతుత్తం లీటరు నీటికి, అరచెక్క నిమ్మరసం కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకుమచ్చ తెగులు నివారణ కోసం ఎం-45 లేదా కాపర్ ఆక్సీక్లోరైడు మూడు గ్రాములు లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారీ చేయాలన్నారు. వేరుశనగలో పప్పు గట్టిపడే సమయంలో జిప్సం 2 క్వింటాళ్లు ఒక ఎకరానికి వేయాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన వారిలో శాస్త్రవేత్త ఓబయ్య, బాపట్ల ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, రాధాకష్ణమూర్తి, ఏడీఎ లక్ష్మి, ఏఓ చంద్రశేఖర్, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

దళితవర్గాల నాయకత్వంలో పనిచేస్తా

మాజీ మంత్రి డాక్టర్ పాలేటి

ప్రజాశక్తి - చీరాల

ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు అత్యధికంగా ఉన్న చీరాల ప్రాంతంలో దళితులు స్వతంత్రంగా జీవించే పరిస్థితి ఉండేదని, అత్యధిక జనాభా కలిగిన వాళ్లే ఇక్కడి రాజకీయాలు నడిపిస్తారని, అలాంటి వారి నాయకత్వంలో తాను పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేర్కొన్నారు. పేరాల స్థానిక గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో ప్రజా వేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం అధ్యక్షతన బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో సమిష్టి కృషితో గెలిపించుకున్నారని, అయితే గెలుపుకోసం పనిచేసిన వారికి సమస్య ఎదురైతే ధైర్యంగా మాట్లాడే పరిస్థితి ఇక్కడ లేదని అన్నారు. దళితుల మనోభావాలు, భావోద్వే గాలు వేరని, వీళ్ల బాధలు అర్థం కాని పెత్తనం చేసే మనస్థత్వం కలిగిన వ్యక్తులను ఇక్కడ ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. అగ్రవర్ణ నాయకత్వాన్ని ఇక్కడి ప్రజలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు రుద్దితే ఎందుకు భరించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తాను దళితుల నాయకత్వంలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు. గత రెండు దశాబ్దాలుగా దళితుల ఓట్లతో గెలిచిన వ్యక్తులు దళితులపైనే పెత్తనం చేసి అణచివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో అలాంటి పరిస్థితి ఉండదని అన్నారు. పేరే మీది, పెత్తనం మాదే అన్న నినాదంతో దళిత వర్గం చేస్తున్న రాజకీయ ఉధ్యమంలో తాను ముందుంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కూడా ఆలోచించాలని కోరారు. పదేళ్లు నియోజకవర్గ ప్రజలు భయాందోలనతో జీవించిన పరిస్థితులనుండి బయటికి తెచ్చేందుకు మరొకరిని గెలిపిస్తే వీళ్లూ అదే బాటలో ఉన్నారని అన్నారు. అందుకే ఈసారి జరగబోయే ఎన్నికలలో టిడిపి, వైసిపి, జనసేన ఏ పార్టీ అధిష్టానం సీటు ఇచ్చిన పోటీ చేస్తానని అన్నారు. ఎవ్వరూ సీటు ఇవ్వకపోతే స్వతంత్రంగానైనా పోటీలో ఉంటానని ప్రకటించారు. తాను గెలిపిస్తే పేరుకు మాత్రమే తాను ఉంటానని పెత్తనమంతా దళిత, బిసి, మైనారిటీల వారిదేనని అన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే అత్యదిక జనబలం ఉన్న దళితులు స్వతంత్ర రాజకీయాలు చేసే పరిస్థితి రావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఎంసి మాజీ ఛైర్మన్ డేటా జోసెఫ్, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, దేవరపల్లి బాబురావు, ఎస్‌కె జిలాని పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎం కొండయ్య

కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చీరాల

టిడిపి అధికారానికి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన సమక్షంలో ధోని కనకరాజు ఆధ్వర్యంలో మండలంలోని వాడరేవుకు చెందిన 150కుంటుబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో సలగల రాజశేఖర్, నాసిక వీరభద్రయ్య, బుద్ధి బసవాచారి, కూరపాటి పూర్ణ, కౌతరపు జనార్ధరావు, గుర్రం మల్లేశ్వరరావు, కర్పూరపు సుబ్బలక్ష్మి, ఎర్ర శివ నాగ మల్లేశ్వరి, తెల్లబోలు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల పందేలు

ప్రథమ స్థానంలో నిలిచిన ఘంటసాల ఎడ్లు

ప్రజాశక్తి-పొదిలి, మర్రిపూడి

మర్రిపూడి మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు మంగళవారం ఉత్సాహంగా సాగాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త, స్పేస్ విజన్ అధినేత తుమాటి వెంకట నరసింహారెడ్డి ఆర్థిక ప్రోత్సాహంతో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 12 జతల ఎడ్లు పాల్గొన్నాయి. కష్ణా జిల్లా నుండి 2, ప్రకాశం జిల్లా నుండి 4, కడప జిల్లా నుండి 2, నంద్యాల నుండి 2 , బాపట్ల నుంచి 2 జతల ఎడ్లు పోటీ పడ్డాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి లక్ష రూపాయలను కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన మేక కష్ణమోహన్ ఎడ్ల జత 4000 అడుగుల దూరం లాగి ప్రథమస్థానంలో నిలిచింది. రెండో బహుమతి రూ.90 వేలను ప్రకాశం జిల్లా టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావు ఎడ్ల జత 3843.11 అడుగుల దూరం లాగింది. మూడో బహుమతి రూ.80 వేలను ఘంటసాల గ్రామానికి చెందిన మేక కష్ణమోహన్, తాడేపల్లి టౌన్‌కు చెందిన లక్కిరెడ్డి నిక్షేత్‌రెడ్డిల ఉమ్మడి ఎడ్లు గెలుచుకున్నాయి. నాలుగో బహుమతి రూ.70 వేలను బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి వీరస్వామి చౌదరి ఎడ్ల జత గెలుచుకుంది. ఐదో బహుమతి రూ.60 వేలను వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం బాదర గ్రామానికి చెందిన చెందిన సిద్ధారెడ్డి నాగసుబ్బారెడ్డి ఎడ్ల జత గెలుచుకుంది. ఆరో బహుమతి రూ.50 వేలను నంద్యాల జిల్లా బేతంచర్ల గ్రామానికి చెందిన మేకల వెంకటరాయుడు ఎడ్ల జత గెలుచుకుంది. ఏడో బహుమతి రూ.40 వేలను అదేజిల్లాకు చెందిన గుటిక రవితేజశ్వరరెడ్డి ఎడ్ల జత 3264 అడుగులు లాగింది. ఎనిమిది, తొమ్మిదో బహుమతులకు సమానంగా లాగిన రెండు ఎడ్ల జతలకు సమానంగా ఇవ్వడం జరిగింది. టంగుటూరు గ్రామానికి చెందిన మధ్యన కోటేశ్వరరావు, రాచర్ల మండలం రాచర్ల మండలం సత్యవోలు గ్రామానికి చెందిన బాలరాజుల ఎడ్ల జతలకు చెరో రూ.25 వేలు బహుకరించారు.

చంద్రబాబునాయుడికి

నేను చెత్తో, బంగారమో చూపిస్తా..

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

చంద్రబాబు నాయుడికి తాను చెత్తనో, బంగారమో రానున్న ఎన్నికల్లో కొండపిలో చూపిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం రాత్రి శింగరాయకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి సురేష్ మాట్లాడుతూ తాను కొండపికి వచ్చానని ఒక దళితుడిని అని కూడా చూడకుండా చంద్రబాబు తనను చెత్త అని మాట్లాడటం జరిగిందన్నారు. తాను చెత్తనో, బంగారాన్నో రానున్న ఎన్నికల్లో ఆయనకు చూపిస్తానని సవాల్ విసిరారు. చంద్రబాబు, పవన్ పిల్లి, ఎలుక లాంటి వాళ్లని చెప్పారు. కొండపి ఎమ్మెల్యే స్వామి కూడా తనపై అవాస్తవాలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడి జనాల్లో మెప్పు పొందేందుకు ప్రయత్నం చేస్తున్నాడని. ఎవరు ఏందో చూపిస్తామని వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి ఐక్యతగా పనిచేస్తే జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడొచ్చన్నారు. కొంతమంది కార్యకర్తలు భవనాలు కట్టి ఇబ్బందుల్లో ఉన్నారని, అలాంటి కార్యకర్తలకు ఇబ్బందులు లేకుండా మంచి రోజులు వస్తాయని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని వివరించారు. ఈ నెల 19వ తేదీ జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సభకు మండల పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఎంపీపీ కట్ట శోభారాణి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ తన్నీరు ధర్మరాజు, జెసిఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, శీలం రాము, వైస్ ఎంపీపీ ఎస్‌కే షకీలా, పామర్తి మాధవరావు పాల్గొన్నారు.

'స్మృతివనం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

'బూచేపల్లి' పిలుపు

ప్రజాశక్తి-దర్శి

ఈ నెల 19న విజయవాడలో జరిగే అంబేద్కర్ స్మృతివనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దర్శి ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పొదిలి రోడ్డులోని బూచేపల్లి స్వగృహంలో దర్శి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి.. అంబేద్కర్ స్మృతివనం కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా బూచేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా కొనియాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్మృతి వనంలో ఏమీ లేదని, గ్రాఫిక్స్‌గా తయారుచేసి భూమిని వేరే వాళ్లకు అమ్మాలని చూశారని, కానీ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీల కోసం, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన స్మృతి వనం ఏర్పాటు చేయడం దేశంలోనే ప్రథమమని అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చేసిందేమీ లేదని, వాళ్లకు ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన పథకాలను రద్దు చేసే దైర్యం

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ఉందా.? అని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175కి 175 గెలిచే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు పనిచేస్తాయని, 175 సీట్లు గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ యొక్క స్మృతివనం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు నుసుం నాగిరెడ్డి, రత్నంరాజు, ఎస్సీ సెల్ నాయకులు దేవప్రసాద్, పోలయ్య, దర్శి ఎంపీపీ గోళ్ళపాటి సుధారాణి, పార్టీ మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్ళపాటి మోషే, వీరగంధం కోటయ్య, పాల్గొన్నారు.

సామాజిక సమతాసంకల్ప

మారథాన్‌ను నిర్వహించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'సామాజిక సమతా సంకల్పం' మారథాన్, మానవహారం కార్యక్రమం బాపట్లలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాల నిర్వహణపై కమిటీలోని జిల్లాస్థాయి అధికారులతో బుధవారం ఆయన తన ఛాంబర్లో సమీక్షించారు. తదుపరి ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈ నెల 18న గురువారం ఉదయం 9 గంటలకు బాపట్లలోని మున్సిపల్ హైస్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించాలన్నారు. తదుపరి సూర్యలంక రోడ్డులోని అగ్రికల్చరల్ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు వేడుకలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలలో ప్రజలు విరివిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇళ్ల స్థలాల్లో మౌలిక సదుపాయాలకు

రూ.21.33 కోట్లు..

- రోడ్లు, హద్దు రాళ్లు, సర్వీసు రోడ్లకు కేటాయింపు
- వెంటనే చేపట్టాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తాడేపల్లిలో సిఎం క్యాంపు ఆఫీసులో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఇళ్ల స్థలాల ఎజెండాపైనే ఆయన సిఎం క్యాంపు ఆఫీసుకు వచ్చారు. అదే సమయంలో ఇక్కడ కలెక్టర్ దినేష్‌కుమార్ ఇళ్లస్థలాల కోసం చేపట్టిన స్థలాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.21.33 కోట్ల అంచనాలతో కార్పొరేషన్ అధికారులకు ప్రొసీడింగ్ జారీ చేశారు. అయితే రైతులకు డబ్బులు ఇంకా చెల్లించాల్సి ఉంది. రెండు నెలలుగా రేపోమాపో అంటున్నారు. బుధవారం నాడు జరిగిన భేటీలో నిధులపై స్పష్టత వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నిధులు గురువారం విడుదలవుతాయని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. మల్లేశ్వరపురం వద్ద 209.49 ఎకరాలలో, ఎన్.అగ్రహారం వద్ద 220.53 ఎకరాల్లో ఈ మౌలిక సదుపాయాల పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

ఓటర్ల తుదిజాబితా విడుదలకు చర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల తుది జాబితా విడుదలకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 22న ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఇందుకోసం అన్ని నియోజకవర్గాలలో వచ్చిన 2,06,672 దరఖాస్తులను పరిశీలించామన్నారు. 1,69,644 దరఖాస్తులను విచారించామన్నారు. 30,699 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. మిగిలిన 6,329 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను అత్యంత పారదర్శకతతో పరిశీలిస్తున్నామన్నారు. అలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో రానున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సమర్థంగా రూపొందిస్తున్నామన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొనసాగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని విచారిస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, సిపిఎం నాయకులు ఎన్.కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, టిడిపి నాయకులు గౌస్‌బాషా, బిజెపి నాయకులు రామకృష్ణ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.